క్లుప్తంగా

బాధితుడికి ఎల్‌ఓసీ అందజేత



వనపర్తి రూరల్: రాజనగరం గ్రామానికి చెందిన కరాటే రాములు ప్రమాదవశాతు గాయపడ్డారు. మెరుగైన చికిత్సకోసం ఆయన సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పదించి ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. మంజూరైన రూ రూ.1.25లక్షల ఎల్‌ఓసీ కాపీని శుక్రవారం బాధితుడికి కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి రాజు, రేవల్లి రాజు, గొడుగు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రానికి చెందిన బండారి వెంకటేష్ ఆరోగ్యం బాగుచేసుకునేందుకు రూ.2.5లక్షలు ఎల్‌ఓసీని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మంజూరు చేయించి శుక్రవారం ప్రగతి భవన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు రమేష్, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక



అజ్మీర్

కొత్తకోట రూరల్: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మినీ స్టేడియంలో శుక్రవారం అండర్–14, అండర్–17 బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కొత్తకోటలోని గాడ్స్ ఆన్ వారియర్స్ బాక్సింగ్ అకాడమీకి చెందిన విద్యార్థి ఎస్.కే. బాబా అజ్మీర్, అండర్–17 58కేజీల విభాగంలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపికైనట్లు క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన ఎస్.కే బాబా అజ్మీర్‌ను ఉమ్మడి జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ శారదాబాయి, సీనియర్ కోచ్ నర్సింహులు, సీనియర్ కరాటే మాస్టర్లు జాఫర్ సాదిక్, హరీష్ యాదవ్, ఇంతియాజ్ అంజి, మంజునాథ, కురుమూర్తి యాదవ్, జి.పరమేష్, వి.అరవింద్ చారి, వడ్డే శివరాజ్, ఎండీ. జహంగీర్ తదితరులు అభినందించారు.

సినీ నటుడు కృష్ణకు ఘన నివాళి



వనపర్తిటౌన్: తెలుగు సినీ చరిత్రలో విలక్షణ నటుడుగా ఏ పాత్రలోనైన ఒదిగిపోయిన నట సార్వభౌముడు సూపర్ స్టార్ కృష్ణకు ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుంటి ప్రవీణ్ సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కృష్ణ 2వ వర్ధంతిని శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌక్‌లో కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు ధీరజ్, గౌరవాధ్యక్షుడు మల్లికార్జున్, ప్రతినిధులు రఘు, జ్ఞాని, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

వనపర్తి రూరల్: వనపర్తి పట్టణంలో రోడ్ల విస్తరణలో భాగంగా ఇండ్లు, షాపులు కోల్పోయిన వారందరికి నష్ట పరిహారం చెల్లించి, రోడ్ల విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. ఆయన శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 10, 11 తేదీల్లో వీపనగండ్ల మండలంలో నిర్వహించిన సీపీఎం 3వ మహాసభలలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కమిటీని, ఆమోదించిన 18 తీర్మానాల వివరాలు వెల్లడించారు. నూతన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా పుట్ట ఆంజనేయులు, ఎండీ జబ్బార్, డి బాల్‌రెడ్డి, జీఎస్ గోపి, ఏ లక్ష్మి, ఎం రాజు, జిల్లా కమిటీ సభ్యులుగా మేకల ఆంజనేయులు, మహబూబ్ బాషా, ఎస్ రాజు, బి వెంకటేష్, ఆర్ ఎస్ రమేష్, ఎం కృష్ణయ్య, బాల్యానాయక్, పరమేశ్వర చారి, జి వెంకటయ్య, వెంకట్‌రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. పలు సమస్యలపై తీర్మానాలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.





వనపర్తి వేంకటేశ్వర దేవాలయంలో కార్తీక దీపోత్సవంలో భక్తులు



వనపర్తి చింతల హనుమాన్ ఆలయంలో కార్తీక దీపోత్సవంలో భక్తులు



ఆత్మకూర్‌లో చైర్‌పర్సన్ దంపతుల ప్రత్యేక పూజలు



అమరచింత శివాలయంలో కార్తీక పూజల్లో పాల్గొన్న భక్తులు, దీపాలు వెలిగిస్తున్న మహిళలు

ఆలయాలకు కార్తీక శోభ

సాక్షి, నెట్‌వర్క్: పరమ పవిత్రమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఆలయాలు దీపకాంతుల్లో వెలిగిపోయాయి. ఆత్మకూర్ పట్టణంలోని శ్రీ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో, చెర్ల పరమేశ్వరస్వామి ఆలయంలో, శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరీ మాత ఆలయంలో, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, మల్లాపురం ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీఅష్ట లక్ష్మిఆలయంలో, సాయిబాబా, బీసీకాలనీ శివాలయంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు, సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. రాత్రి నిర్వహించిన దీపోత్సవాలు కనుల పండువగా దర్శనమిచ్చాయి. వివిధ ఆకారాల్లో దీపాలు అలంకరించి వెలిగించారు. అనంతరం స్వామివారి పల్లకీసేవ, జ్వాల తోరణం ప్రవేశం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



ఆత్మకూర్‌లోని బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో కార్తీకపౌర్ణమి దీపాలు వెలిగిస్తున్న మహిళలు

ప్రత్యేక పూజలు..ప్రసాదవితరణ

ఆత్మకూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ దంపతుల ఆధ్వర్యంలో స్థానిక బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి దీపాలు వెలిగించారు. తంగెళ్ల శివకుమార్ దంపతుల ఆధ్వర్యం స్వామి వారి అలంకరణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమాల్లో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

● అమరచింత మండలంలోని ప్రధాన శివాలయాలతో పాటు, చంద్రగడ్ కోటపై వెలిసిన శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమరచింత మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● కొత్తకోట మండల పరిధిలోని కానాయపల్లి గ్రామ సమీపంలో గల శ్రీదత్తకోటిలింగేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరంలో కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా కోటిలింగాల ప్రతిష్ఠతో భక్తులు పులకరించి పోయారు. పౌర్ణమి కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదోనికి చెందిన వీరశైవ ఆగమ పాఠశాల విద్యార్థులతో రుద్రపఠనం, భక్తిశ్రద్ధలతో రుద్రహోమం చేశారు. అర్చకులు వేదమంత్రాలతో పదకొండు వేల శివలింగాలు కలిగిన శివకోటి యంత్రాలకు రుద్రపఠనంతో సంకల్ప పూజలు చేయించి భక్తుల స్వహస్తాలతో పదకొండు వేల శివలింగాలు ప్రతిష్ఠింపచేశారు. ఈ సందర్భంగా వీరశైవ ఆగమ పాఠశాల అధ్యాపకులు మాట్లాడుతూ ఎన్నో జన్మల పుణ్యఫలం వలన మీకు ఈ లింగ ప్రతిష్ఠ చేసే భాగ్యం దక్కిందని దీని వల్ల మీ తరతరాల వంశీకులందరు పునీతులౌతారన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నదానం చేశారు.

బుద్దారం గండి ఆలయంలో..

● గోపాల్‌పేట మండలంలోని బుద్దారం గండి ఆలయంతో పాటు గోపాల్‌పేట కోదండరామస్వామి ఆలయం, రేవల్లి మండలంలోని కేశంపేట వేణుగోపాలస్వామి ఆలయాల్లో కార్తీకపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో దేవుళ్లకు ఆకు పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుద్దారం గండి ఆలయంలో ఆంజనేయ స్వామి మాలధారణ చేసిన వారికి ఆలయం తరుపున అన్నదానం నిర్వహించారు.

● వనపర్తి పట్టణంలో కార్తీక మాసంలో పౌర్ణమి వేళ ఆలయాలు దీపోత్సంతో కళకళలాడాయి. ఆలయ ప్రాంగణాలు కార్తీక దీపాలతో నిండిపోయాయి. భక్తులు సాయంత్రం నుంచి పోటీ పడి ప్రతి ఆలయంలో కార్తీక దీపోత్సవంలో పాల్గొన్నారు. చింతల హనుమాన్, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, రామాలయం, వీరశాస్తా అయ్యప్ప ఆలయాలు, సత్యసాయి మందిరం తదితర ఆలయాల్లో పూజలు, శివాభిషేకం చేశారు. ఉదయం నుంచి భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. రాత్రి వేళలో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా చౌడేశ్వరి ఆలయంలో అభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు



బుద్దారం గండి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న మహిళలు



కొత్తకోట సాయిబాబా ఆలయంలో..



అమరచింత శివాలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

మహనీయులను గుర్తుంచుకోవాలి



గురునానక్, బాలకిష్టయ్య, బిర్సాముండాకు నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

వనపర్తిటౌన్: బడుగుల బాంధవుడు బాలకిష్టయ్య, ఆదివాసీల ఆశాజ్యోతి బిర్సాముండా, విశ్వమెరిగిన గురువు గురునానక్ అని ప్రజావాగ్గేయకారుడు, మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర కన్వీనర్ రాజారాంప్రకాశ్ అన్నారు. శుక్రవారం మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో డాక్టర్ బాలకిష్టయ్య, బిర్సాముండా, గురునానక్ జయంతి వేడుకల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారాంప్రకాశ్ మాట్లాడుతూ గురునానక్ 534, బాలకృష్ణయ్య శత జయంతి, గిరిజన తొలి పోరాట యోధుడు బిర్సాముండా 149వ, జయంతులు ఒకే రోజు కలిసి రావడం నవంబర్ 15 ప్రత్యేకత అని పేర్కొన్నారు. గురునానక్ కులవ్యవస్థను వ్యతిరేకించాడని, గురువు గ్రంధ పవిత్రతకు రూపకల్పన చేశాడని గుర్తు చేశారు. భారతీయ ఆదివాసీ బిర్సాముండా పోరాట పటిమ నేటికి స్ఫూర్తిదాయకమన్నారు. బీహార్, జార్ఖండ్‌లో ముండా రాజ్యాస్థాపనకు విశేషంగా కృషి చేశాడన్నారు. ప్రజల వైద్యుడిగా పేరొంది, నిస్వార్థ సేవలు చేసిన డాక్టర్ బాలకృష్ణయ్య వనపర్తి ప్రాంతం వారు కావడం తెలంగాణ సమాజానికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బి.గిరి రాజాచారి, నాయకంటి నరసింహశర్మ, గంధం నాగరాజు, పరేశ్వరాచారి, బాలేమియా, గంధం గట్టయ్య, శివశంకర్, వెంకటయ్య, వెంకటేష్, బక్కన్న, నరసింహ, కురుమూర్తి, వెంకటస్వామి, ప్రతాప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్ళపల్లిలో శుక్రవారం స్వచ్ఛ భారత్‌పై ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎంపీడీఓ గోవింద్‌రావు మాట్లాడారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలన్నారు. వారానికి ఒక్కసారి సమయం కేటాయించి ఇంట్లోని నిల్వ నీటిని పారబోసి నూతన నీటిని పట్టుకోవడం, పరిసరాలను శుభ్రం చేసుకోవడం వంటి వాటిపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. స్వచ్ఛ గ్రామాలుగా మార్చుటకు ప్రతి ఒక్కరు తోడ్పాటునందించాలన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి నీలమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ గోవింద్‌రావు

బాలకిష్టయ్య సేవలు మరువలేనివి



డాక్టర్ బాలకిష్టయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆయన కుటుంబ సభ్యులు, అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

వనపర్తిటౌన్: స్వాతంత్ర్య సమరయోధుడు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే దివంగత డాక్టర్ బాలకిష్టయ్య సేవలు మరువలేనివని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్ కొనియాడారు. శుక్రవారం డాక్టర్ బాలకిష్టయ్య శత జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తిలో అభివృద్ధికి భీజం వేసింది బాలకిష్టయ్య అన్నారు. ప్రజలకు ఉచితంగా ఇంటింటికి వెళ్లి వైద్య సేవలు అందించి ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తి బాలకిష్టయ్య అన్నారు. అంతకుముందు గురునానక్ జయంతిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలో పలువురి బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి అభయహస్తం కింద రూ.5వేల నగదు అందజేశారు. ఆయా కార్యక్రమంలో పుర చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, నాయకులు ఎల్. సతీష్, రవియాదవ్, మధుగౌడ్, శరవంద, ఎల్‌ఐసీ కృష్ణ, బాషానాయక్, వినోద్ పాల్గొన్నారు.

వనపర్తి: బాలకిష్టయ్యకు శతజయంతి కార్యక్రమంలో భాగంగా ఆయన విగ్రహాలకు ఆయన కుటుంబ సభ్యులు, అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు డాక్టర్ భూపేష్, కుమార్తె ఉదయ శ్రీ, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ఉన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి




పాన్‌గల్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించి పూర్తి వివరాలు అందించాలని ఎంపీడీఓ గోవింద్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వెంగళాయిపల్లి, తెల్లరాళ్ళపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వే వివరాలను ఆయన పరిశీలించారు. మండలంలోని 28 జీపీలల్లో 1012 ఇళ్ల నుంచి వివరాలను సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు.

మాలల సింహగర్జన జయప్రదం చేయండి



అమరచింత: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే మాలల సింహగర్జన కార్యక్రమంలో వేలాదిగా మాలలు పాల్గొని జయప్రదం చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మాందారి భోజరాజు కోరారు. మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం మాలల సింహగర్జన పోస్టర్‌ను విడుదల చేశారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లోఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం మాలల జేఏసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా వీద విష్ణువర్ధన్, ఉపాధ్యక్షుడిగా వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శిగా అల్లనూరు రామస్వామి. గౌరవ సలహాదారుగా రామ్మూర్తి కోశాధికారిగా భార్గవ్, కార్యదర్శులుగాశేఖర్, రమేష్‌లను ఎన్నుకున్నారు. సమావేశంలో వెంకటస్వామి, పలువురు ఉన్నారు.

స్వామియే శరణం అయ్యప్ప



ఆత్మకూర్: ప్రముఖ వేదపండితుడు గోపాలకృష్ణమూర్తి గురుస్వామి ఆధ్వర్యంలో మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం స్థానిక అయ్యప్పస్వామిలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్షలు స్వీకరించారు. కార్యక్రమంలో గురుస్వాములు మెకానిక్ శ్రీనివాస్, ఎస్టీడీ శ్రీను, తదితరులు ఉన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

పాన్‌గల్: క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని షైన్ ఏ లైఫ్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ బాధగొని మానస అన్నారు. మండలంలోని చింతకుంట గ్రామంలో ట్రస్ట్, గ్రామ యువత ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల ముగింపు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన తాడిపర్తి జట్టుకు రూ.50 వేలు నగదు, మెమోంటో అందజేశారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, గ్రామీణ ప్రాంతాల్లోని యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను విజయవంతం నిర్వహించిన గ్రామ యువతకు ఆమె అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాధగొని అనూష, స్థానిక నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



విజేత జట్టుకు బహుమతులు అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్ బాధగొని మానస

సత్తాచాటిన పాన్‌గల్ యువత

గ్రూప్–4 ఉద్యోగాలకు ఆరుగురు ఎంపిక

పాన్‌గల్: గ్రూప్ –4 ఫలితాల్లో మండలంలోని వివిధ గ్రామాల అభ్యర్థులు సత్తా చాటారు. గురువారం వెల్లడించిన ఫలితాల్లో పలువురు కొలువులు సాధించారు. మండలం నుంచి ఆరుగురు అభ్యర్థులు ఎంపిక కాగా, ఒకే కుటుంబంలో అన్నదమ్ములు ఉద్యోగాలు సాధించడంతో ఆయా కుటుంబాల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు ఇది ఆరంభం మాత్రమేనని ఉన్నతమైన కొలువులు సాధించడమే తమ లక్ష్యమని పేర్కొంటున్నారు.

గ్రూప్ -1 సాధించడమే లక్ష్యం



రవినాయక్



విజయ్ (ఇద్దరు అన్నదమ్ములు)

పాన్‌గల్ మండలం దావాజిపల్లి తండాకు చెందిన లోక్యానాయక్, మన్నెమ్మ దంపతుల పెద్ద కుమారుడు రవినాయక్ రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. తండ్రి వ్యవసాయం, తల్లి గృహిణి. బీటెక్ పూర్తి చేసి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాడు. గ్రూప్ -1 ఉద్యోగం సాధించడమే లక్ష్యమని పేర్కొన్నాడు. సోదరుడు విజయ్‌కు మెడికల్ డిపార్టుమెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. ఒకే కుటుంబంలో అన్నదమ్ముల ఇద్దరికి ఉద్యోగాలు రావడంతో ఆ కుటుంబంలో ఆనందానికి అవదులు లేవు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.


ఉన్నత ఉద్యోగం సాధించడమే లక్ష్యం



తనూశ్రీ

మండలంలోని తెల్లరాళ్ళపల్లితండాకు చెందిన తనూశ్రీ(చిన్న) మున్సిపల్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించింది. తల్లి ఇందిరమ్మ అంగన్‌వాడీ కార్యకర్త, తండ్రి చంద్రూనాయక్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు. గ్రూప్ పరీక్షల కోసం రోజుకు 8 నుంచి 10 గంటలు చదివింది. గ్రూప్ -1 ఉన్నత ఉద్యోగం సాధించడమే లక్ష్యమని ఆమె పేర్కొంది. గిరిజన తండా నుంచి ఉద్యోగం సాధించడంపై తల్లిదండ్రులు, తండావాసులు సంతోషం వ్యక్తం చేశారు.

రేమద్దుల నుంచి ముగ్గురు..



సాయిబాబా

గ్రూప్ -4 ఫలితాల్లో మండలంలోని రేమద్దుల గ్రామం నుంచి ముగ్గురు ఉద్యోగాలు సాధించారు. గ్రామానికి చెందిన బాలకిష్టమ్మ, రాములు కుమారుడు స్వామి గురుకుల పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా, చంద్రకళ, వెంకట్‌కృష్ణారెడ్డిల కుమారుడు రాంచంద్రారెడ్డి జీహెచ్‌ఎంసీలో జూనియర్ అసిస్టెంట్. చెన్నమ్మ, నర్సింహల కుమారుడు సాయిబాబా హైదరాబాద్ మెట్రోపాలిటన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. తండ్రి చిన్నప్పుడే చనిపోవడంతో తల్లి చెన్నమ్మ కూలీ పనులు చేస్తూ చదివించింది. ఆమె పడిన కష్టానికి అన్నదమ్ములం ఉద్యోగాలు సాధించారు. 2009లో అన్న సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించాడు. దీంతో సంతోషంగా ఉందన్నాడు. భవిష్యత్‌లో ఉన్నత ఉద్యోగం సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ఖిల్లాఘనపురం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను శుక్రవారం బాధితులకు అప్పగించినట్లు ఎస్ఐ సురేష్‌గౌడు తెలిపారు. మండల పరిధిలోని మల్కిమియాన్‌పల్లి గ్రామానికి చెందిన పట్నం చిన్నయ్య రూ.25 వేల ఫోన్, సూరాయపల్లికి చెందిన ఎండీ రజాక్ రూ.16500 సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నారు. ఈ విషయం బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేశారు. వాటిని బాధితులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. సెల్‌ఫోన్‌లు అప్పగించడంతో పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఎస్ఐ రవి